
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 217 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.04.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



సమావేశంలో హాజరైన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఈ నెల (మార్చి) 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రణాళిక శాఖ నోడల్ విభాగంగా వ్యవహరించే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఐదు దశల్లో నిర్వహించనున్నాట్లు తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న గ్రామ సభలు, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లా స్థాయి సమావేశాలను నిర్వహించాలని, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలతో ఈ కార్యక్రమం ముగియనున్నట్లు వివరించారు.. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, రోడ్డు భద్రత (అరైవ్-అలైవ్), సంక్షేమం, పిల్లల భద్రత ఉ డ్రగ్స్ నిర్మూలన, రైతు సంక్షేమం, విద్య, క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి 10 ప్రత్యేక అంశాలపై శాఖల వారీగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను ప్రభుత్వం వినియోగించనుందనీ, క్షేత్రస్థాయిలో పనులు పారదర్శకంగా, వేగంగా జరిగేలా చూడటమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా తో పాటు అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## అందుబాటులో పెట్రో ఉత్పత్తులు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అమెరికా,ఇరాన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు సరఫరా, భారతదేశంలో పెట్రో ఉత్పత్తుల అందుబాటుపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో అమెరికా,ఇరాన్ మధ్య యుద్ధం, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో భారతదేశం అన్ని రకాల పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశం రిఫైనరీ విషయంలో నాలుగో స్థానం, ఎగుమతుల విషయంలో ఐదో స్థానంలో ఉందని తెలిపారు. పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతిలో మూడో స్థానంలో ఉన్నప్పటికీ పశ్చిమాసియాలో జరుగుతున్న పరిణామాలతో భారతదేశానికి ఇప్పటికిప్పుడు వచ్చిన ఇబ్బందేమీ లేదని వెల్లడించారు.

దేశంలో పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం వంటి పెట్రోలియం ఉత్పత్తులు, క్రూడ్ ఆయిల్ నిల్వలు సరిపడినంతగా ఉన్నాయని పేర్కొన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి దేశంలో ఇంధన భద్రతకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. (స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ (మంగళూరు, పాదూర్, విశాఖపట్టణం లోని వ్యూహాత్మక ఇంధన నిల్వలు) పెంచుకోవడంతోపాటుగా దేశీయంగా చమురు ఉత్పత్తి, ఇథనాల్ బ్లెండింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. దీని కారణంగా గత కొన్నేండ్లుగా దేశంలో ప్రజలకు పెట్రోల్ ఉత్పత్తులు అందుబాటులో ఉంచడంతోపాటుగా అంతర్జాతీయంగా ఎలాంటి పరిస్థితులు ఎదురవుతున్నా..దేశీయంగా ధరలు పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ నేపథ్యంలో పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులతో భారతీయులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో భారతదేశ ఎగుమతులు, దిగుమతులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, షిప్పింగ్ పోర్ట్స్ మంత్రిత్వ శాఖ, పెట్రోలియం మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రత్యక్ష పన్నుల విభాగం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌తో కలిసిన ఒక వివిధ మంత్రిత్వ శాఖల బృందాన్ని ఏర్పాటుచేసిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. పెట్రోలియం మంత్రిత్వ శాఖ 24/7 కంట్రోల్ రూమ్ చేసి దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా, నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపారు.

## పెరిగిన విద్యుత్ డిమాండ్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదైందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఒక ప్రకటనలో తెలిపారు. దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్), ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) పరిధిలో రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఉదయం 11:01 గంటలకు 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైందన్నారు. డిమాండ్ పెరిగినా వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా సరఫరా చేశామని చెప్పారు. ఈ మైలురాయి తెలంగాణ ఆర్థిక వృద్ధి, కార్యనిర్వహణ సామర్థ్యం, అద్భుత సమన్వయానికి నిదర్శనమని పేర్కొన్నారు.

భౌగోళికంగా చిన్న రాష్ట్రం అయినప్పటికీ, పెద్ద రాష్ట్రాల గరిష్ట లోడ్లను అధిగమించే స్థాయికి చేరుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రగతి పారిశ్రామిక, వ్యవసాయ, పట్టణాభివృద్ధిలో మన వేగాన్ని స్పష్టం చేస్తోందని అన్నారు. పంజాబ్, హర్యానా, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి పారిశ్రామిక రాష్ట్రాల కంటే ఎక్కువ డిమాండ్‌ను అధిగమించడం పట్ల ఆయన విద్యుత్ సంస్థలకు అభినందనలు తెలిపారు. "తెలంగాణ కేవలం సమకాలీన అవసరాలను తీర్చడం మాత్రమే కాదు, రాబోయే వేసవి గరిష్ట డిమాండ్‌ను అధిగమించేందుకు ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉంది. బలమైన గ్రిడ్ వ్యవస్థ, ముందుచూపు ప్రణాళిక, సమన్వయంతో ఉన్న వ్యవస్థ మన బలం"

## అక్రమ క్వారీలతో ప్రభుత్వ ఆదాయానికి గండి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అక్రమ మైనింగ్ సాగిస్తున్నని బీఆర్ ఎస్ఎల్పీ ఉ పనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు విమర్శించారు. ఓఆర్ఆర్‌ను ఆనుకుని ఉన్న రాజేంద్ర నగర్ మానస హిల్స్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా మంత్రి పొంగులేటి సంస్థ 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' కొండలను పిండి చేస్తున్నదని తెలిపారు. ఆ సంస్థ అక్రమంగా రూ.కోట్లు దండుకుంటుంటే ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ అల్లుడి అనుయాయులకు ఎలాంటి ఓపెన్ బిడ్డింగ్ లేకుండానే 17 ఎకరాల ప్రభుత్వ భూమి కట్టబెట్టడం పట్ల ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఇండ్లను కూల్చే హైడ్రాకు మంత్రులు, వాళ్ల బంధువులు చేస్తున్న అక్రమ క్వారీలు, భూకబ్జాలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. అక్రమ మైనింగ్ నిలిపేసి, దోచుకున్న సంపదను పెనాల్టీతో సహా రికవరీ చేయడంతోపాటు అడ్డగోలు భూ కేటాయింపులను రద్దు చేయాలని హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నిబంధనలకు తూట్లు పొడుస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ క్వారీలతో సహజ సంపదను కొల్లగొట్టే దందా చేస్తుంటే రెవెన్యూ, మైనింగ్, పీసీబీ, హెచ్‌ఎండీఏ అధికారులు ఎందుకు అటువైపు కన్నెత్తి చూడటం లేదని ప్రశ్నించారు. రాత్రి పగలు తేడా లేకుండా భారీ యంత్రాలతో బండరాళ్లను తొలుస్తూ, అక్రమంగా తరలిస్తూ యధేచ్ఛగా వ్యాపారం చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదని అడిగారు. సాధారణ వ్యక్తులకు ఒక న్యాయం, మంత్రికి ఒక న్యాయమా?అని సూటిగా ప్రశ్నించారు. ఇతరులు చేస్తే అక్రమ వ్యాపారం, మంత్రి కుటుంబం చేస్తే ఆ అక్రమం సక్రమం అవుతుందా?అని అడిగారు. విద్యుత్ మంత్రి భట్టి విక్రమార్క, పర్యావరణ మంత్రి కొండా సురేఖ, గనుల శాఖ మంత్రి వివేక్ సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు మొద్దు నిద్ర నటిస్తున్నదని ప్రశ్నించారు. ఆయా శాఖల్లోని విజిలెన్స్ విభాగాలు పని చేయడం లేదా? లేక సహచర మంత్రి చీకటి వ్యాపారానికి ఉద్దేశ్యపూర్వకంగానే సహకరిస్తున్నాయా?అని అడిగారు. ఇందులో ఎవరెవరికి ఎంతెంత వాటాలు ముడుతున్నాయని ప్రశ్నించారు.అధికారుల నుంచి మంత్రులు, ముఖ్యమంత్రి వరకు ఎందరి చేతులు తడుస్తున్నాయని అడిగారు. ఏ అనుమతి లేకుండా అక్రమంగా క్వారీ నిర్వహిస్తూ కొండలను మాయం చేస్తూ భారీ స్థాయిలో రాళ్లు, కాంక్రీటు తరలించడం చట్టవిరుద్ధమనే విషయం తెలియదా?అని ప్రశ్నించారు. ఒకవైపు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని రేవంత్‌రెడ్డి రియల్ ఎస్టేట్ దందా కోసం పేదల ఇండ్లు కూల్చుతున్నారని తెలిపారు. మరోవైపు అదే ముఖ్యమంత్రి తన అల్లుడి అనుయాయుల క్వారీ కోసం ఎలాంటి బిడ్డింగ్ లేకుండా గంపగుత్తగా 17 ఎకరాల ప్రభుత్వ భూమిని నిబంధనలకు విరుద్ధంగా నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టారని విమర్శించారు. ప్రభుత్వానికి రూ.కోట్ల నష్టం జరుగుతున్నదనీ, ఓపెన్ బిడ్డింగ్ పిలవాలని తాము డిమాండ్ చేసినా స్పందించడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నది ప్రభుత్వమా? లేక రియల్ ఎస్టేట్ కంపెనీనా?అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన ముఖ్యమంత్రి, మంత్రులే భూ బకాసురులుగా మారి భక్షిస్తుంటే ఇక రక్షించే వారెవరని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ క్వారీని వెంటనే మూసివేయించాలనీ, ఇప్పటి వరకు కొల్లగొట్టిన సహజ సంపద మొత్తాన్ని పెనాల్టీతో సహా రికవరీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.

## సైనేడ్ కన్నా పారాక్వాట్ డైక్లోరైడ్ ప్రమాదకరం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: సైనేడ్ కన్నా పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు) అత్యంత ప్రమాదకమైందనీ, ఆ గడ్డి మందును దేశవ్యాప్తంగానూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. గడ్డిమందుపై నిషేధం విధించే అంశాన్ని చట్టసభల్లో ఎంపీలు,ఎమ్మెల్యేలు లేవనెత్తాలని కోరింది. మంగళవారం హైదరాబాద్‌లోని కోఠిలో ఐఎమ్ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.కిషన్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. అందులో తెలంగాణ రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ ఎంపీ కడియం కావ్య, రాజ్యసభ సభ్యులు బి.సురేశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, కాంగ్రెస్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఐఎమ్ఏ గౌరవ కార్యదర్శి డాక్టర్ వి.అశోక్, కోశాధికారి డాక్టర్ టి.దయాల్‌సింగ్, డాక్టర్ డి.ద్వారకనాథరెడ్డి, సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నిమ్స్ నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ గంగాధర్, గాంధీ ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ టి.కృపాల్ సింగ్, టీజీఎంసీ వైస్ చైర్మెన్ డాక్టర్ జి.శ్రీనివాస్,డీఏపీపీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మర్రి మహేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ రాకేష్ చెన్నా(నెఫ్రాలజిస్ట్), డాక్టర్ సన్నీ డేవిస్, గడ్డి మందు బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు తమ అభిప్రాయాలను వ్యక్తపర్చారు.

## బడ్జెట్‌లో ఆర్టీసీకి రూ. 9500 కోట్లు కేటాయించాలి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 2026-2027 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో ఆర్టీసీకి రూ. 9500 కోట్లు కెటాయించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి తెలిపారు. బడ్జెట్‌లో మహాలక్ష్మి పథకానికి నెలకు రూ. 380 కోట్లు చొప్పున సుమారు రూ 4560 ఇవ్వాలని కోరారు. విద్యార్థులు, దివ్యాంగులు, జర్నలిస్టులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ అమరవీరుల కుటుంబాలకు, కిడ్నీ వ్యాదిగ్రస్తులకు, ఎన్జీవోలకు ఇస్తున్న సబ్సిడీ డబ్బులు సుమారు రూ 405 కోట్లు ,రిటైరైన ఆర్టీసీ కార్మికులకు వివిధ బకాయిలను చెల్లించడానికి సుమారు రూ. 1700 కోట్లు అవసరమన్నారు. కార్మికుల ఫిఎఫ్ అసలుకు వడ్డీతో కలిపి సుమారు రూ 1560 కోట్లు, సీసీఏ వడ్డీతో కలిపి రూ 870 కోట్లు చెల్లించాలని సూచించారు. ఆర్టీసికి మొత్తం రూ 9500 కోట్లు డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమర్పించారు.

## సేవా కార్యక్రమానికి రండి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:టీచ్ ఫర్ ఛేంజ్ ట్రస్ట్ మార్చి 27న చేపట్టిన సేవా కార్యక్రమంలో రావాలంటూ రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను ట్రస్ట్ ఫౌండర్, సినీ నటి మంచులక్ష్మి ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో లక్ష్మి మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె తాను స్థాపించిన ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను మంత్రికి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధన కోసం తమ సంస్థ చేయూతగా నిలుస్తోందని తెలిపారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న సేవలకుగానూ మంచు లక్ష్మిని మంత్రి సీతక్క అభినందించారు.

## దొంగతనం కేసులో నిందితునికి 07 సంవత్సరాల శిక్ష,జీవిత ఖైదు,2500 రూపాయల జరిమానా విధించిన విధించిన జిల్లా జడ్జి శ్రీమతి శ్రీవాణి




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : 2024 సంవత్సరంలో పట్టణం లోని బంగల్ పేట్ కి చెందిన రాపాని శ్రీను, నిజామాబాద్ కి చెందిన వేముల సుజాత అనే ఇద్దరు వ్యక్తులు,నిర్మల్ పట్టణం లోని బస్టాండ్ సమీపంలో ఒక వ్యక్తి మెడ లో నుండి 6 గ్రాముల బంగారు గొలుసు, మొబైల్ ఫోన్ ను దొంగిలించడం జరిగింది.దీంతో బాధిత వ్యక్తి నిర్మల్ పట్టణ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన తరువాత, ఈరోజు నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు గౌరవ న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి గారు, నిందితుడికి 7 సంవత్సరాల జైలు శిక్షతో పాటు,2500 రూపాయల జరిమానా విధించారు.

ఈ సందర్భంగా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ...

సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని ఎస్పీ తెలిపారు.నిర్మల్ పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు. నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వినోద్ రావు, విచారణ అధికారులు ఎం. ప్రవీణ్ కుమార్ (ఇన్స్పెక్టర్), డి.రమేష్ (ఎస్ఐ), కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ అయిన ASI – డల్లు సింగ్, అనిల్ కుమార్ PC లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## హోలీ సంబరాల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



: బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు దృశ్యం



హోలీ సంబరాల్లో బోరంచు శ్రీకాంత్ రెడ్డి


అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మావల నివాసంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రంగులు పూసి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ శ్రేణులుపాల్గొని సోదర భావాన్ని, సామరస్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో మావల సర్పంచ్ ధర్మపూరి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ కోతపల్లి స్వప్న అడెల్లు, పరమకుశం వెంకటేష్, భూమేష్, కాడె దినేష్ ,అంబడి అక్షయ్, తురాటి గంగన్న, అంబడి నరేష్, డొగ్గలి ప్రవీణ్, నవీన్, సంతోష్ తదితరులు ఉన్నారు. ప్రతీ ఒక్కరు ఆనందంగా ఈ రంగుల హోలీ జరిపుకోవాలని ల పండుగ స్ఫూర్తిని పాటించి, సమాజంలో సానుకూలతను వ్యాప్తి చేయాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## రంగుల మయంగా జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం

**ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్న పోలీసు అధికారులు, సిబ్బంది**

**జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**





హోలీ సందర్భంగా నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల నృత్యం చేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆధ్వర్యంలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి రంగులు చల్లుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. పరస్పర స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగను సురక్షితంగా, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సౌభ్రాతృత్వం, ఆనందం, ఐక్యత మరింత పెరగాలని ఆకాంక్షించారు. అలాగే పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ హోలీ వేడుకల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా , నిర్మల్ ఏ ఎస్పీ సాయి కిరణ్ ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు,ఎస్ఐ లు, ఆర్ ఎస్.ఐ లు, సిబ్బంది ఉన్నారు.

## హోలీ సంబరాలలో ఆదిలాబాద్ జిల్లా పోలీసు యంత్రాంగం.



హోలీ సంబరాల్లో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : దేశవ్యాప్తంగా హోలీ పండుగ సందర్భంగా ఈరోజు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం లో జిల్లా పోలీసుల సమక్షంలో అంగరంగ వైభవంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, పిఓ ఐటిడిఏ యువరాజ్ మర్మట్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి మౌనిక ఐపిఎస్, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్ పోలీస్ అధికారులు రంగులు చల్లుతూ హోలీ పండుగను జరుపుకున్నారు.

ఒకరినొకరు మిఠాయిలు తెనిపించుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## హత్యాయత్నం కేసు నందు ఇద్దరు నిందితులు (తండ్రీ కొడుకులు) అరెస్ట్.

పట్టణంలో శనివారం కత్తితో దాడి చేసిన నిందితుడు.

దాడికి వినియోగించిన కత్తి రెండు సెల్ ఫోన్లు, స్వాధీనం.

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఆర్థిక లావాదేవీల మనస్పర్థల కారణంగా హత్యా ప్రయత్నం.

బాధితుని ఫిర్యాదుతో ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు.

టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు

నిందితుల వివరాలు

A 1) ఉమర్ ఖలీల్ ఏఖలీల్ రంజాని (51) S/O ఉమర్ రంజాన్, రియల్ ఎస్టేట్ వ్యాపారి, బొక్కలగూడ , ఆదిలాబాద్.

A 2) వసీం కోకర్ ఏ ఎండి వసీం కోకర్ S/O ఉమర్ ఖలీల్, రియల్ ఎస్టేట్ వ్యాపారి, బొక్కలగూడ ఆదిలాబాద్.




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నిన్న ఆదిలాబాద్ పట్టణంలో జరిగిన కత్తితో దాడి కేసు నందు ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు తెలిపారు. బాధితుడు ప్రకాష్ జైస్వాల్ ఏ బాలు జైస్వాల్ (46) S/O పవన్ కుమార్ జైస్వాల్ ఆదిలాబాద్ పట్టణం విద్యానగర్ కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, గతంలో కొన్ని సంవత్సరాల కిందట ఉమర్ ఖలీల్ మరియు ఇతను కలిసి కొన్ని స్థలాలను కొనుగోలు చేసినట్లు, ఎక్కువకాలం లాభాలు రాణి సందర్భంలో తిరిగి తన డబ్బులను తీసుకొవడం జరిగిందని బాధితుడు తెలిపారు. ఇప్పుడు ఆ భూములకు ఎక్కువ ధరలు రావడంతో తనకు అందులో భాగస్వామ్యం ఉందని, బాధితునితో మనస్పర్థలు ఉన్న కారణంగా శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో విద్యానగర్ ప్రాంతంలో అతనిపై కొడుకు ప్రోత్సాహం తో తండ్రి కత్తితో దాడి చేసి హత్య ప్రయత్నం చేయడం జరిగిందని, వారిద్దరిని ఈరోజు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వీరిద్దరి వద్దనుండి దాడికి పాల్పడిన కత్తిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని అదేవిధంగా వీరి రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వారిద్దరిని రిమాండ్ కై న్యాయస్థానానికి పంపడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలకైనా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

## అత్యాచారం కేసులో నిందితునికి 20 సంవత్సరముల జైలు శిక్ష, రూ15000/- జరిమాన...

**బాధిత మైనర్ బాలికకు 3 లక్షల రూపాయలు పరిహారం...**

జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 03: జిల్లాలోని మల్యాల పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన మైనర్ బాలికను,నిందితుడు మహమ్మద్ రజాక్ వయస్సు 50 సంవత్సరాలు అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద, 2022 సం.లో మల్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.ఇట్టి కేసులో నిందితునికి ఇరవై సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఇరవై వేల జరిమానా విధిస్తూ జడ్జీ రత్న పద్మావతి తీర్పు వెలువరించారు.

## ఘనంగా హోలీ పండుగ సంబరాలు



సారంగాపూర్ అమృత్ తెలంగాణ:హోలీ.. చిన్నా పెద్దలు తమ తమ వయస్కులతో సంబరంగా జరుపుకునే గొప్ప పండగ... చెడుపై మంచి విజయాన్ని సూచించే పండగ అని కూడా చెప్పుకుంటారు.సాంస్కృతిక ప్రాముఖ్యత గల ఈ రంగుల పండగ శీతాకాలం ముగింపు, వసంతకాలం ప్రారంభాన్ని సూచిస్తుంది. ఒకరికొకరు రంగులు చల్లుకోవడం వల్ల పాత విభేదాలు దూరమై ఐక్యత ఆనందం పెరుగుతాయని భావిస్తూ పండుగను సంబరంగా జరుపుకుంటారు.. ఈ పండగ వచ్చిందంటే చాలు.. అనువైన వారం ఉండాలే గాని... ఇక తగ్గేదేలే అన్నట్టుగా... దావత్ లే..

దావతులు... ఇదిలా ఉండగా సారంగాపూర్ మండల కేంద్రం తో పాటు గ్రామాలలో హోలీ... అదే రంగుల పున్నమును ఘనంగా జరుపుకున్నారు.. పిల్లలు పెద్దలు మహిళలు అన్ని వర్గాల వారు వరుసకు రక్తసంబంధీకులు కాని వారందరిపై రంగులు చల్లుకుంటూ... ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు..చిన్న పెద్దల మధ్య బేధాలు లేకుండా కలిసికట్టుగా పండుగ జరుపుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## హోరాహోరిగా కుస్తీ పోటీలు..




బజార్హత్నూర్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలో సాంప్రదాయంగా వస్తున్న కుస్తీ పోటీలు మంగళవారం హోరాహోరిన సాగాయి. మొదట పిల్లలతో కొబ్బరికాయతో ప్రారంభమైన కుస్తీ పోటీలు స్థాయిని బట్టి రూ.10 నుంచి రూ.5000 వరకు పోటీలు నిర్వహించారు. రాష్ట్ర,అంతరాష్ట్ర మల్లయోధులతో హోరాహోరి నా ముగిసింది. ఈ కుస్తీ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా పక్క రాష్ట్రాలైనటువంటి నాందేడ్, యవత్మల్, అవురంగబాద్, అమరావతి, కిన్వాట్, మహూర్ తదితర జిల్లాల నుండి మల్లయోధులు పాల్గొన్నారు. ప్రస్తుతం పరిస్థితుల్లో యువత, క్రికెట్, తదితర క్రీడల పట్ల మోజు చూపుతున్నప్పటికీ గ్రామీణ ప్రజలు మాత్రం ఈ కుస్తీ పోటీల పట్ల మోజును వీడడం లేదు. ఈ పోటీలను వీక్షించడానికి చిన్న, పెద్ద మహిళలు అనే తారతమ్యం లేకుండా భారీ ఎత్తున తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు సైతం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పరచ సాయన్న, గ్రామస్తులు డుబ్బుల చంద్ర శేఖర్, చట్ల వినీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం

## అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమావేశం....



కలెక్టర్లకు దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సమావేశానికి హాజరైన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా మార్చ్ 3 అమృత్ తెలంగాణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు శ్రీకారం (మార్చి) 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సదస్సు నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రణాళిక శాఖ నోడల్ విభాగంగా వ్యవహరించే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఐదు దశల్లో నిర్వహించనున్నాట్లు తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న గ్రామ సభలు, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లా స్థాయి సమావేశాలను నిర్వహించాలని, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలతో ఈ కార్యక్రమం ముగియనున్నట్లు వివరించారు. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వం ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, రోడ్డు భద్రత (అరైవ్–అలైవ్), సంక్షేమం, పిల్లల భద్రత డ్రగ్స్ నిర్మూలన, రైతు సంక్షేమం, విద్య, క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి 10 ప్రత్యేక అంశాలపై శాఖల వారీగా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమ పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను ప్రభుత్వం వినియోగించనుందనీ, క్షేత్రస్థాయిలో పనులు పారదర్శకంగా, వేగంగా జరిగేలా చూడటమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఘనంగా జరుపుకున్న హోలీ సంబరాలు.







మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 3, మల్లాపూర్ మండలంలో గ్రామాలు ఎటువంటి అంతరాయం లేకుండా ఆనందంగా జరుపుకున్నారు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ రంగుల పండగ మనిషిలోని చెడును పారద్రోలి మంచిని పెంపొందించుకోవడానికి సంకేతంగా భావిస్తారు .ఒకప్పుడు హిందువులు జరుపుకునే హోలీ పండుగ ఇప్పుడు కుల మత బేధాలు లేకుండా రంగులు చల్లుకుని తమ ఆనందాల్ని రెట్టింపు చేసుకున్నారు గ్రామాల్లో మహిళలు ,చిన్నపిల్లలు సైతం ఉయ్యాల కోలాట పాటలు, పల్లెటూరు జానపద పాటలు మరియు డప్పుల నృత్యాలతో తమ సంస్కృతులను చాటుతూ హోలీ జరుపుకున్నారు ఇక నాయకులు కూడా రంగులు పూసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్తూ దీనిలో భాగంగా మల్లాపూర్ మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బంజారా సేవసంగ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్,రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్ రెడ్డి ,మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,బీజేపీ నాయకులు గోపిడి శ్రీనివాసరెడ్డి పలు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు

# హోలీ వేడుకల్లో పూర్వ విద్యార్థులు

## - 1992-93 పదో తరగతి పూర్వ విద్యార్థుల హోలీ సంబరాలు





మెట్ పల్లి అమృత్ తెలంగాణ మార్చి 03: మెట్ పల్లిలో పదవ తరగతి ( 1992-93 ) పూర్వ బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పదవ తరగతి (1992-93) బ్యాచ్ వారు తమ సన్నిహితులకు ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందంలో మునిగితేలారు. ఆత్మీయ మిత్రులతో హోలీ పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో ఒకరినొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అత్యంతం హోలీ వేడుకతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అత్మీయ మిత్రులు, పూర్వ విద్యార్థులు మహమ్మద్ ఆజీమ్, సుధాకర్, సంతోష్, , వెంకటేష్, బద్రి వేణు భుమేశ్వర్, మహేష్ సత్యనారాయణ, వేణుగోపాల్, అన్నం నాగరాజ్, ప్రవీణ్, ప్రసాద్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండలంలో అసంతృప్తిగా గ్రామాలపాలన

## మొగిలిపేట లాంటి మేజర్ గ్రామ పంచాయితీలో ఇప్పటికీ నిర్వహించని గ్రామ సభ..

మల్లాపూర్ అమృత్ తెలంగాణ మార్చి 3, మల్లాపూర్ మండలం లో గ్రామాల్లో పాలన అసంతృప్తి ఉందని మమ్మల్ని గెలిపిస్తే అదిచేస్తాం,ఇది చేస్తాం అని ఎంఎల్ఏ తరహాలో హామీలిచ్చి గెలిచిన నాయకుల్ని నిలదీయాల్సిన అవసరముందని ప్రజలు భావిస్తున్నారు . రోడ్లు ,మురికి కాలువలు, సగం నిర్మాణం జరిపి నిలిపివేసిన పల్లె దవాఖానాలు ,ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు సరిగా లేవు వీటిని పట్టించుకునే నాథుడే లేడు. మండలంలో వ్యక్తి గత మరుగు దొడ్లు కట్టుకున్న వారికి ఏళ్లు గడుస్తున్నఇంకాడబ్బులు రావడం లేదు, నాలుగైదేళ్ళగా ఎంతో మంది ఎంపీడీవో లు వచ్చారు ,పోయారు కానీ సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని ప్రజలు వాపోతున్నారు ఎలక్షన్ కు ముందు సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేసిన నాయకులు అడిగితే బడ్జెట్ లేదు అంటున్నారు కొందరైతే కుల సంఘాలకు భవన నిర్మాణాలు చేయిస్తానని హామీలిచ్చి గెలిచిన తర్వాత ఆ ఊసే లేదు .ఈ తంతు ప్రతి గ్రామంలో ఉంది ఏం చేయాలోప్రజలు నిర్ణయించుకోవాలి.

మొగిలిపేట లో...

మల్లాపూర్ మండలంలో మేజర్ గ్రామ పంచాయితీ అయినా మొగిలిపేట లో క్రొత్త పాలక వర్గం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ గ్రామసభ నిర్వహించక పోవడం ప్రజల దురదృష్టం. కొందరు వ్యక్తి గత మరుగుదొడ్లు కట్టుకొని ఏళ్లు గడుస్తున్నా వారికి డబ్బులు పడకపోవడం (, ఒకే లిస్టులో పేరున్నా కొందరికి రావడం ,కొందరికి రాకపోవడం) అడిగితే వస్తే ఉంచకుంటామా, ఇవ్వమా అంటూ నిర్లక్ష్యపు సమాధానాలు వింటున్నాము. వీజూఎశీ ఆఫీసు లో అడిగితే మీ జీపీ లో అడగమని చెప్తున్నారు ఇలా ఒకరి మీద ఒకరు చెప్తూ సామాన్యునికి పాలన పట్ల అసహ్యం కలిగిస్తున్న అధికారుల పని తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గ్రామ అభి వృద్ధి ప్రణాళికలు,పథకాలు వాటి సమస్యల గురించి నీటి సమస్య, కరెంట్ సమస్య గురించి, గ్రామ సభ ఆమోదించిన వాటికి నిధులు కేటాయించడం


ఇవన్నీ గ్రామసభ లో చర్చించబడాలి కానీ వీటికి పూర్తి విరుద్ధంగా జరుగుతుందని గ్రామసభ జరపాల్సిన విషయంలోజరపకుండా నిధుల విషయంలో,విధుల విషయంలో ఒకవేళ స్వంత నిర్ణయాలు తీసుకుంటే తమ నియంతృత్వ పాలనకు నిదర్శనమని గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అప్పుడు ప్రజాగ్రహానికి కాక తప్పదు గ్రామస్థులందరితో కూడిన ఒక ప్రజాస్వామ్య వేదికను జరపకపోవడమంటే ప్రజాస్వామ్యంలో ప్రజలను అవమాన పరిచినట్టే

# అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి రథోత్సవం

## రథబలి హరణం ,వేధమంత్రోచరణ మధ్య రథయాత్ర

### ప్రత్యేక పుజలు నిర్వహించిన భక్తులు....జాతర పాల్గొన్న భక్తులు,గ్రామస్తులు





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ మార్చి 3 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అతిపురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి మెదలు రాత్రి 12 గంటల వరకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది.యజ్ఞ అర్చకులు చక్రపాణి అగమ నర్సింహామూర్తి చార్యులు స్వామివారి ములవిరాట్ కు పంచామృత లతో అభిషేకం చేసీ ఉత్సవమూర్తులను ప్రత్యేక పుజలు నిర్వహించారు. రాత్రి రథయాత్ర కోసం హరణం చేసి వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మ లను రథంలోకీ తిసుకోచ్చి రథబలి తదితర పుజలను వేధమత్రోచరణ మధ్య నిర్వహించారు. అనతరం గ్రామంలోని ప్రధాన విదు లలో స్వామి వారి రథయాత్ర జరిగింది. స్వామి వారు అలయం కు చెరిన తర్వాత అర్చకులు స్వామి వారి ఉత్సవ ముర్తులతో నృత్యం చేశారు.అనతరం పడిత సత్కరం జరిగింది, జాతర వేడుకలలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నరు. ఈకార్యక్రమంలో దేవలయకమిటీ సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు ,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చుటకు చలివేంద్రం ఏర్పాటు




పెద్దవూర :అమృత్ తెలంగాణ: ప్రజల దాహార్తిని తీర్చుటకు చలివేంద్రం ఏర్పాటు చేశామని సిఆర్పీఫ్ జవాన్ రామావత్ లక్ష్మనాయక్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి సాగర్ మండలం జమ్మనకోట తండాలో గ్రామానికి చెందిన సిఆర్పీఫ్ జవాన్ సొంత ఖర్చులతో చలివేద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్యా నాయక్ గత కొన్ని రోజులుగా ఎండలు పెరుగుతుండతో గ్రామం లో తాగునీటి సమస్య నెలకొందని కావున నా వంతుగా చలివేంద్రం ద్వారా తాగునీటిని అందిస్తునాన్ని తెలిపారు.

వేసవి కాలంలో గ్రామ ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందిలేకుండా చలివేంద్రం ఏర్పాటు చేశానని తెలిపారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీకు, ఎంపీటీసీ హచ్చు నాయక్, శారి,బుచ్చి, పవన్, వార్డు మెంబెర్ శ్రీను, మాజీ సర్పంచి ముని, జమాలా, రమావత్ ముని, రంగనాయక్, కొండ, జమ్మనకోట సర్పంచిశ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే కుంభం



భువనగిరి: అమృత్ తెలంగాణ:హోలీ పండుగ సంబరాలు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ తో కలిసి జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో రంగులు జల్లుతూ, బ్యాండ్ మేళా మధ్య డాన్సులు చేస్తూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజక వర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలు గొప్పవని, ప్రతీ పండగకు ఒక పరమార్ధం ఉంటుందని అన్నారు. హోలీ అన్ని రంగుల కలయిక అని, సంతోషం, సామరస్యంతో కేరింతలు కొడుతూ నిర్వహించుకున్నట్లు తెలిపారు. భువనగిరి పట్టణంలో వాడవాడలా బైక్ ల పై తీరుతూ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ హోలీ వేడుకలు నిర్వహించుకున్నామని అన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు

చండూరు :అమృత్ తెలంగాణ: మండలంలోని అన్ని గ్రామాలలో, మున్సిపల్ పట్టణంలో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ పట్టణ ప్రజలు సోమవారం రాత్రి కామ దహనం చేశారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ వేడుకలను పిల్లలు, పెద్దలు, వృద్ధులు, మహిళలు, సంబరాలు చేసుకున్నారు. ఏ గలిలో చూసిన హోలీ పండుగ సంబరాలు కనపడ్డాయి.హోలీ పండుగ రోజు కామ దహనం చేసి నిప్పును ఇంటికి తీసుకురావడం ఆ నిప్పులో శనగలు, కొబ్బరి కుడుకను కాల్చుకొని తినడం ఆనవాయితీగా వస్తుంది. ఆనందోత్సవాల మధ్య హోలీ రంగులు ఆటపాటలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, ఎస్పై శివకుమార్, కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, బుష్పాక వాసు, పార్టీల నాయకులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా ఘనంగా హోలీ పండగా..



ఘనంగా హోలీ రంగేళి సంబరాల్లో పాల్గొన్న కుస్లీ గ్రామ యువకులు



మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి ని కలిసి హోలీ జరుపుకున్న సర్పంచుల



## హోలీ రంగేళి సంబరాల్లో కౌన్సిలర్లు అభిమానులతో నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి

నిర్మల్ జిల్లా మార్చ్ 3 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా వ్యాప్తంగా హోలీ సంబరాలు మిన్నంటాయి హోలీ పండుగను ఘనంగా జరుపుకున్న నాయకులు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది పోలీస్ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగుల తో ప్రజల జీవితాలు కలర్ఫుల్ గా ఉండాలని ఆకాంక్షించారు హోలీ సంబరాల్లో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, నిర్మల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కూచడి శ్రీ హరిరావు, ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ దంపతులు కావ్య గణేష్ చక్రవర్తి, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, బైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి,,, ప్రజా ట్రస్టు చైర్మన్ బోస్లే మోహన్రావు పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్, సర్పంచులు కౌన్సిలర్లు హోలీ సంబరాలు లో పాల్గొన్నారు



కార్యకర్తలతో హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే రామారావు పటేల్

# మున్సిపల్ ఎజెండా లో ఒకవర్గానికే అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటు.

### విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్. విమర్శ...



మాట్లాడుతున్న బిజెపి సీనియర్ నాయకులకు రావుల రామనాథ్,

నిర్మల్ జిల్లా మార్చ్ 3 అమృత్ తెలంగాణ నిర్మల్ మున్సిపల్ ఎన్నికల అనంతరం హుటాహుటిన అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి మరి ఒక వర్గానికే అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటని సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. మరి రానున్న రంజాన్ వేడుకలకు వాటి బిల్లుల చెల్లింపు కోసమే ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు కనిపిస్తుందని అన్నారు. గతంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముఖ్యమంత్రి తో నిర్మల్ మున్సిపల్ అభివృద్ధికై 50 కోట్లు నిధులు కేటాయించాలని కోరగా 15 కోట్లు మంజూరైన సంగతి తెలిసిందే, ఈ పనులను అధికారులతో సమీక్షించి 42 వార్డులలో అక్కడి అవసరాలను బట్టి నిధులు కేటాయిస్తే, టెండర్లు సైతం పూర్తయితే, మొన్నటి అత్యవసర సమావేశంలో ఈ టెండర్లు రద్దు చేయడాన్ని భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తుంది. ఈ విషయమై నిన్న కలెక్టర్ అభిలాష అభినవకు స్థానిక మున్సిపల్ చైర్మన్ పై ఫిర్యాదు చేయడం జరిగింది. నిర్మల్ పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే త్రాగునీటి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి 62.50 కోట్లు, మురికి నీటి శుద్ధి కోసం 42 కోట్లతో ఎస్ టి పి ప్లాంట్ల మంజూరుకు కృషి చేశారని అన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంజి రాజు, కమ్మం సురేందర్, సాదాం అరవింద్, వొడిసెల అర్జున్, నరేష్, సాత్విక్, సూరజ్, విఠల్, శశాంక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య


ఆలేరు :అమృత్ తెలంగాణ: మరికొద్ది రోజుల్లో సాగునీటి విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆలేరు నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జి పనులు, అలాగే రాజపేట మండలం కాల్వపల్లి గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను ఆయన ప్రత్యక్షంగా సందర్శించి పురోగతిని సమీక్షించారు. పనుల నాణ్యత, వేగం, సాంకేతిక ప్రమాణాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాల్వ ద్వారా వచ్చే సాగునీటిని కింది ప్రాంతాల పొలాలకు సమర్థవంతంగా మళ్లించే విధంగా సాంకేతిక చర్యలు చేపట్టాలని గుత్తేదారుకు స్పష్టమైన సూచనలు చేశారు. నీటి ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా,రైతులకు ఇబ్బందులు కలగకుండా పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య తెలిపారు.

# సినిమా సినిమాకీ లాంగ్ గ్యాప్.. రీజన్ చెప్పిన మృణాల్



మొదట బుల్లితెరపై సందడి చేసిన ఈ నార్త్ భామ తర్వాత మెల్లిగా సినిమాల్లోకి వచ్చి వెండితెరపై కనిపించింది. ఏదైనా దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలంటారు పెద్దలు. అలా కాకుండా అంతా అయిపోయాక ఎంత చక్కబెట్టాలన్నా మొత్తం శూన్యంలానే కనిపిస్తుంది. ఇప్పుడు హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ది కూడా అదే సిట్యుయేషన్. మొదట బుల్లితెరపై సందడి చేసిన ఈ నార్త్ భామ తర్వాత మెల్లిగా సినిమాల్లోకి వచ్చి వెండితెరపై కనిపించింది. అయితే మృణాల్ తన సినీ జీవితాన్ని ముందుగా మొదలుపెట్టింది మరాఠీ సినిమాలతో. ఆ తర్వాత బాలీవుడ్ కు వెళ్లి అక్కడ పలు హిందీ సినిమాల్లో నటించింది. కానీ తన శ్రమకు తగ్గ ఫలితాన్ని మాత్రం మృణాల్ బాలీవుడ్ లో అందుకోలేక పోయింది. సరిగ్గా అదే టైమ్ లో మృణాల్ కు తెలుగులో సీతారామం సినిమాలో నటించే అవకాశం దక్కింది. సీతారామంలో దుల్కర్ సల్మాన్ సరసన సీత పాత్రలో నటించిన మృణాల్ ఒక్క సినిమాతోనే టాలీవుడ్ ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. తన నటనతో అందరినీ మెప్పించి వావ్ అనిపించింది. దానికి తగ్గట్టే ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సీతారామం తర్వాత మృణాల్ కు తెలుగులో వరుస పెట్టి అవకాశాలు వచ్చాయి. దీంతో ఇక మృణాల్ మళ్లీ వేరే ఇండస్ట్రీ వైపు చూసింది లేదు. రెండో సినిమాగా నాని తో చేసిన హాయ్ నాన్న సినిమా కూడా సూపర్ హిట్ అయింది. అదే టైమ్ లో మృణాల్ కు కోలీవుడ్ నుంచి శివ కార్తికేయన్ కు జంటగా ఏ ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఓ సినిమా ఛాన్స్ వచ్చింది. కారణాలేంటో తెలీదు కానీ మృణాల్ మాత్రం ఆ అవకాశాన్ని వద్దనుకుంది. . మిడ్ నైట్ 2.30కి షాక్ ఇచ్చిన పాకిస్థానీ! కోలీవుడ్ ఛాన్స్ వద్దనుకుని అదే టైమ్ లో మృణాల్ టాలీవుడ్ లో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు మృణాల్ కు కోలీవుడ్ నుంచి మరో ఆఫర్ వచ్చింది లేదు. గ్లామర్ విషయంలో ఎలాంటి కండిషన్స్ పెట్టకపోయినా అమ్మడికి సినిమా అవకాశాలు తగ్గాయనేది మాత్రం వాస్తవం. అయితే రీసెంట్ గా మృణాల్ ను ఎందుకు ఎక్కువ సినిమాలు చేయడం లేదని అడగ్గా, తను చేస్తున్న పాత్రలను ఆడియన్స్ ఆదరిస్తున్నారని అందుకే పాత్రల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్నట్టు మృణాల్ తెలిపింది.

# మాళవిక ప్లేస్ కొట్టేసిన శృతి హాసన్..?



ప్రభాస్ రాజా సాబ్ సినిమా మీద చాలా ఆశలు పెట్టుకున్న అమ్మడు ఆ సినిమాతో తన రేంజ్ పెరుగుతుందనే ఆలోచనలో ఉంది. మలయాళ భామ మాళవిక మోహనన్ త్వరలో రాజా సాబ్ తో తెలుగు ఎంట్రీ ఇస్తుంది. ఐతే డైరెక్ట్ తెలుగు సినిమా చేయలేదు కానీ మాస్టర్ తో అమ్మడు తెలుగు ఆడియన్స్ ముందుకు వచ్చింది. తమిళ్ లో ఇప్పటికే ఆడియన్స్ ని అలరిస్తున్న మాళవిక తెలుగు ఆడియన్స్ మనసులు గెలుచుకోవాలని చూస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమా మీద చాలా ఆశలు పెట్టుకున్న అమ్మడు ఆ సినిమాతో తన రేంజ్ పెరుగుతుందనే ఆలోచనలో ఉంది. ఇదిలాఉంటే లోకేష్ కనకరాజ్ తో మాస్టర్ సినిమా చేసిన మాళవిక ఆ టైం లోనే కూలీ సినిమా గురించి డిస్కషన్ వచ్చిందట. రజనీ కూతురిగా ముందు తననే అనుకున్నారని కాకపోతే ఆ ఛాన్స్ మిస్ అయ్యిందని అంటుంది మాళవిక. ప్రస్తుతం లోకేష్ కనకరాజ్ సూపర్ స్టార్ రజినీతో కూలీ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో శృతి హాసన్ ఫిమేల్ లీడ్ గా నటుస్తుంది. రజిని కూతురిగా ఈ సినిమాలో శృతి హాసన్ కనిపిస్తుందని తెలుస్తుంది. ఐతే లోకేష్ ఈ పాత్ర కోసం ముందు మాళవికని అనుకున్నారని తెలుస్తుంది. ఐతే మరి ఆమెను ఎందుకు వద్దనుకున్నారో ఏమో కానీ మాళవిక ప్లేస్ లో శృతి హాసన్ వచ్చి చేరింది. ఐతే శృతి హాసన్ ఈమధ్యనే లోకేష్ కనకరాజ్ తో ఒక వీడియో సాంగ్ చేసింది. ఆ కాంబినేషన్ సెట్ అవ్వడం వల్ల ఈ ఛాన్స్ వచ్చి ఉండొచ్చని అంటున్నారు. ఈమధ్య శృతి హాసన్ తన దాకా వచ్చిన ఛాన్స్ లను వదిలేస్తుంది. అడివి శేష్ తో డెకాయిట్ సినిమా ముందు శృతి హాసన్ నే హీరోయిన్ గా ఫిక్స్ చేయగా మధ్యలో ఏమైందో ఏమో కానీ ఆమె ప్లేస్ లో మృణల్ ఠాకూర్ ని తీసుకున్నారు. లాస్ట్ ఇయర్ ప్రభాస్ తో సలార్ 1 సినిమా చేసిన అమ్మడు నెక్స్ట్ తెలుగు సినిమా ఏది ఒకే చేయలేదు. తమిళ్ లో కూడా శృతి హాసన్ కేవలం కూలీ ఒక్కటే చేస్తుంది. అక్కడ మాళవిక ప్లేస్ లో శృతి హాసన్ వస్తే.. ఇక్కడ శృతి ప్లేస్ లో మృణాల్ వచ్చింది. మరి శృతి కెరీర్ మీద అంత ఫోకస్ గా లేదన్న టాక్ ఎప్పటినుంచో వినిపిస్తుంది. అంతకుముందు ఏమో కానీ ఇప్పుడు కొత్త హీరోయిన్స్ చాలామంది ఆప్షన్స్ ఉన్నారు కాబట్టి ఆమెను లైట్ తీసుకునే ఛాన్స్ ఉంటుంది.

# సలీం కోసం అనార్ వెయిటింగ్

తాజాగా షామా షేర్ చేసిన ట్రెడిషనల్ శారీ లుక్ ఇంటర్నెట్ ని మరిగిస్తోంది. షామా శికందర్ పరిచయం అవసరం లేదు. వరస ఫోటోషూట్‌లతో అగ్గి రాజేస్తున్న ఈ బ్యూటీ బోల్డ్ / డస్కీ లుక్స్ తో హృదయాల్ని టచ్ చేస్తుంది. తాజాగా షామా షేర్ చేసిన ట్రెడిషనల్ శారీ లుక్ ఇంటర్నెట్ ని మరిగిస్తోంది. చీరలో షామా ముగ్ధ మనోహర రూపానికి యూత్ ఫిదా అయిపోతోంది. షామా ఈ కొత్త లుక్ లో సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. దేవదాస్ కోసం ఎదురు చూస్తున్న పార్వతిలా.. సలీం కోసం వెయిటింగ్ లో ఉన్న అనార్ లాగా కనిపిస్తోందంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. సింపుల్ శారీకి డిజైనర్ బ్లౌజ్ కాంబినేషన్ పర్ఫెక్ట్ ఫిట్ గా కనిపిస్తోంది. చేతిలో కలువ రేకు బూరె బుగ్గను తాకుతుంటే యథాలాపంగా ఏదో ఆలోచిస్తూ కనిపించింది. షామా ట్రెడిషనల్ లుక్ కి బంగారు వర్ణం డిజైనర్ పరికిణీ, చెవులకు ఆ పొడవాటి జూకా అదనపు ఆకర్షణగా మారింది. ఈ లుక్ చూడగానే విరహంతో వీగిపోతున్న రాణిలా కనిపిస్తోందంటూ కొందరు అభిమానులు పొగిడేస్తున్నారు. యే మేరీ లైఫ్ హై ఫేమ్.. నటి షామా.. జేమ్స్ మిల్లిరోన్ తో రొమాంటిక్ డేట్ లో ఉన్న సంగతి తెలిసిందే. డేటింగ్ వ్యవహారం ఎలా ఉన్నా కానీ, షామా ఇప్పటికీ బాలీవుడ్ లో అవకాశాల కోసం వేటను ఆపలేదు. సౌత్ సినీపరిశ్రమలపైనా దృష్టి సారించిందని కథనాలొచ్చాయి.



## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దిశా పటానీ బిగ్ బ్లో..



షాకవ్వాలంతే ఇదిగో ఇక్కడ దిశా పటానీ లేటెస్ట్ ట్రెండీలుక్ తో కుర్రకారు హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది. ట్రెడిషనల్ లెహంగా.. ఇంకేవైనా.. దుస్తులు ఏవి? అనేది ముఖ్యం కాదు. వాటిని ప్రదర్శిస్తున్నది ఎవరు? అనేదే ముఖ్యం. కొందరు డ్రెస్ తొడిగితే ఆ డ్రెస్ కే అందం వస్తుంది. ఇదే కేటగిరీకి చెందుతుంది దిశా పటానీ. ఇదిగో ఇక్కడ దిశా పటానీ లేటెస్ట్ ట్రెండీలుక్ తో కుర్రకారు హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది. అంటూ ఎల్లే ఇండియా – ది ఎల్లే లిస్ట్ 2024 పేరుతో రిలీజ్ చేసిన ఈ స్పెషల్ ఫోటోషూట్ కుర్రకారు వాట్సాప్ లలో వైరల్ గా మారుతోందంటే దానిలో ఎంత ఎలివేషన్ కనిపిస్తోందో అర్థం చేసుకోవాలి. పటానీ ఎంపిక చేసుకున్న డిజైనర్ డ్రెస్ లో ఎంతో హాలి గా కనిపిస్తోంది. ముఖ్యంగా తన అందాలను ఎలివేట్ చేయడంలో ఈ డ్రెస్ అద్భుతంగా సెట్టయిందని చెప్పాలి కెరీర్ మ్యాటర్ కి వస్తే .. ఇటీవల కల్కి 2898 ఏడి చిత్రంలో కనిపించింది దిశా పటానీ. తదుపరి సీక్వెల్ లోను కనిపించనుంది. మరోవైపు వెల్ కం టు ది జంగిల్ లాంటి భారీ మల్టీస్టారర్ చిత్రంలోను దిశా నటిస్తోంది. ఇవేగాక, తన తదుపరి చిత్రాల గురించి అప్ డేట్ చెప్పాల్సి ఉంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com